ChimataMusic.com

# మళ్ళి మళ్ళి ఇది రాని రోజు..

**చిత్రం: రాక్షసుడు (1986)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఆమె: మళ్ళి మళ్ళి ఇది రాని రోజు.. మల్లి జాజి అల్లుకున్న రోజు..

అతడు: జాబిలంటి ఈ చిన్నదాన్ని.. చూడకుంటె నాకు వెన్నెలేది??

ఆమె: ఏదో అడగాలని,

అతడు: ఎంతో చెప్పాలని,

ఆమె: రగిలే ఆరాటంలో.. వెళ్ళలేను.. ఉండలేను.. ఏమి కాను??

అతడు: మళ్ళి మళ్ళి ఇది రాని రోజు..

ఆమె: మల్లి జాజి అల్లుకున్న రోజు..

**చరణం 1:**

అతడు: చేరువైన రాయబారాలే, చెప్పబోతే మాట మౌనం..

ఆమె: దూరమైన ప్రేమ ధ్యానాలే, పాడలేని భావగీతం..

అతడు: ఎండల్లో వెన్నెల్లో ఎంచేతో, ఆమె: ఒక్కరం ఇద్దరం అవుతున్నాం

**అతడు**: వసంతాలు ఎన్నొస్తున్నా, కోకిలమ్మ కబురేది??

**ఆమె**: గున్నమావి విరబూస్తున్నా, తోటమాలి జాడేది??

**అతడు**: నా ఎదే తుమ్మెదై సన్నిధే చేరగా!!

**ఆమె**: మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు..

**అతడు**: మల్లి జాజి అల్లుకున్న రోజు..

## చరణం 2:

**ఆమె**: కళ్ళ నిండా నీలి స్వప్నాలే, మోయలేని వింత మోహం..

**అతడు**: దేహమున లేవు ప్రాణాలే, నీవు కాదా నాకు ప్రాణం??

**ఆమె**: సందిట్లో ఈ మొగ్గే పూయనీ, **అతడు**: రాగాలే బుగ్గల్లో దాయనీ..

**ఆమె**: గులాబీలు పూయిస్తున్నా.. తేనెటీగ అతిథేడీ??

**అతడు**: సందె మబ్బులెన్నొస్తున్నా.. స్వాతిచినుకు తడుపేది??

**ఆమె**: రేవులో నావలా నీ జతే కోరగా!!

**అతడు**: జాబిలంటి ఈ చిన్నదాన్ని.. **ఆమె**: చూడకుంటే నీకు వెన్నెలేది??

**అతడు**: ఏదో అడగాలని, **ఆమె**: ఎంతో చెప్పాలని,

**అతడు**: రగిలే ఆరాటంలో.. వెళ్ళలేను.. ఉండలేను.. ఏమి కాను??

**ఆమె**: మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు..

**అతడు**: మల్లి జాజి అల్లుకున్న రోజు..

**ఆమె**: లాలలాల లల లాలలల..

**అతడు**: ఊహు ఊహు.. ఆహ ఆహ అహా..